కామెడీ కథ

# సన్మానం మీకే



'సన్మానం మాకా' - ఆ ఆడిటోరియంలో కూర్చున్న అందరూ ఎవరికి వాళ్లు ఆశ్చర్యంగా అనుకొంటున్నారు. ఆ సన్మానం ఏర్పాటు చేసింది ప్రముఖ సినిమా రచయిత శివరాం. ఆహ్వానితులు ఆ కాంప్లెక్సులోని అతని ఫ్లాట్‌కు చుట్టుపక్కల ఉన్నవారు. వాళ్లెవరూ సినిమాకు సంబంధించిన వాళ్లు కాదు. ఆ సన్మాన సభకు ఒక ప్రముఖ నిర్మాత అధ్యక్షుడు కాగా, మరో ప్రసిద్ధ దర్శకుడు ముఖ్య అతిథి. ఆహ్వాన పత్రికలో 'సన్మానం మీకే' అన్న హెడ్డింగుతో ముఖ్య అతిథి పేరు, అధ్యక్షులవారి పేరు ఉంది. క్రింద సన్మానకర్తగా తన పేరు వేసుకొని ఉన్నాడు సినిమా రచయిత శివరాం. సన్మానితులెవరో ఎవరి పేరూ అందులో లేదు.

అంతేగాక ఆడిటోరియం బయట కూడా 'సన్మానం మీకే' అన్న పెద్ద బ్యానర్ కట్టించాడు. కానీ సన్మానితులెవరనేది ఇంకా సస్పెన్సుగానే ఉంది. వేదికకు ఒక వైపు టేబులుమీద తొంభై తొమ్మిది వెండి షీల్డులు అందంగా అలంకరించబడి ఉన్నాయి. వాటి ప్రక్కన పట్టు చీరల, పట్టు పంచెల ప్యాకెట్లు పేర్చి ఉన్నాయి. కార్యక్రమం

ప్రారంభం కాగానే వాటిని అందివ్వ నికి గాను ఆ టేబులుకు అటూ ఇటూ రచ యిత అసిస్టెంట్లు ఇద్దరు ని ఎడి ఉన్నారు.

సన్మాన కార్యక్రమానికి సమయం ఆస న్నమైంది గాని ప్రసిద్ధ వ్యక్తులెవరూ సిం చలేదు. వేదికమీద కూర్చున్న అధ్య క్షుల వారు, నిర్మాతగారు తప్ప. మరి ఆ శ్లులు అందుకొనేదెవరు?

ఇదేమీ ఆషామాషీ వ్యవహారం దు. సన్మానం చేసేది ప్రముఖ రచయిత, సినీసా మ్రాజ్యాన్ని తన గ్లామర్ రచనలతో ర్మా తలకు కాసుల వర్షం కురిపించే శి ాం. ఆయన సినిమాలన్నీ, శతదినోత్స ాలు, రజతోత్సవాలు, వజ్రోత్సవాలు జ పుకు న్నాయి. ఆయన కథలంటే సినిమ ఇండ స్ట్రీలో యమక్రేజ్. సినిమా రచయి ఒకొక ప్రతిష్ఠ తెచ్చిన ఏకైక వ్యక్తి ఆయన.


స్టేజిమీద ఉచితాసనాల మీద కూర్చున్న నిర్మాతగారికి, దర్శక వారికి కూడా అర్థం కావడం లేదు, వరికి సన్మానం చేయాలో. అదే యం ఇద్దరూ చాలాసేపట్నుంచి చెవు కొరు క్కుంటున్నారు. హడావుడిగా టూ ఇటూ తిరుగుతున్న శివరాంగారు కసారి వాచీ చూసుకొని తన శ్రీమతి సహా స్టేజి మీద తమ కోసం ఖాళీగా ఎ రుచూ స్తున్న ఆసనాలలో కూర్చున్నారు కార్యక్ర మాన్ని ఇక ప్రారంభించండన్న తన ప్రక్కనే ఉన్న అధ్యక్షులవారికి సై చేసారు.

అధ్యక్షులవారు లేచి, కొద్దిసే ప్రతి భను గురించి మాట్లాడి, 'శివరా గారు తాను ఇంత మంచి కథలు అందించడా కారణభూతు లయిన వారికి ఈ సన్మానం ఏర ు చేసారని, ఆ సన్మానగ్రహీతలెవరో తనకూ తెలి దనీ, శివరాం గారిమీద అభిమానంతో ఈ కా క్రమానికి హాజ రయ్యాను' అని చెప్పి తలీమని క ర్చున్నాడు.

తరువాత ముఖ్య అతిథిగారు చి, ఇదే చెప్పేస రికి ప్రేక్షకుల్లో అలజడి ప్రారం యింది. సన్మానం ఎవరికో చెప్పాల్సిందేనంటూ కే ు వేసారు.

రచయిత శివరాం మైకు ద కొచ్చి, ఆడియ న్స్ని చూస్తూ, ''సన్మానం రెవరికో కాదు. మీకే. ఒక్కొక్కరికి వెండి షీ పట్టుబట్టలు'' అన్నాడు.

అంతే... అప్పటివరకూ గొణధ్వనులతో ఉన్న ఆడిటోరియం కాస్తా నిశ్శ మయిపోయింది. ఎవరికివాళ్లు రచయిత అంత గ వాడు కావడానికి తామెలా కారణభూతులయా అర్థంగాక సత



మతమయిపోయారు. వాళ్ల ముఖాల్లో అర్థంకాని సస్పెన్సుతో కూడిన ఆనందం కనిపిస్తూ ఉంది.

రచయిత శివరాం తన ఉపన్యాసం కొనసాగిస్తూ ''అవును. ఇది పచ్చినిజం. నా విజయాలకు కారణం మీరే. ఎలా కారణమయ్యారో అది నాకొక్కడికే తెలుసు. పోస్టుగ్రాడ్యుయేషను చదువు పూర్తయిన తరువాత సినిమాలకు కథలు రాద్దామని ఈ భాగ్యనగరానికి వచ్చాను. వచ్చిన కొత్తలో చాలా ఇబ్బందులు పడ్డాను. అసిస్టెంటు డైరెక్టరుగా భుక్తి గడుపుకొంటూ ఎన్నో కథలు రాసి, ఎందరో నిర్మాతలకు వినిపించాను. నా సబ్జెక్టులు ఎవరికీ నచ్చలేదు. అలాంటి పరిస్థితుల్లో ఒకరోజు బ్రహ్మచారినయిన నేను వంట చేసుకోవడానికి కూరగాయల కోసం మార్కెట్కొచ్చాను. ఇప్పటి మా అత్తగారు, ఆనాడు నాకేమీ కాని చెంగమ్మగారు ఆరోజు

**పోట్లూరు సుబ్రహ్మణ్యం**

మార్కెట్లోనే ఉన్నారు'' ఆగి ఊపిరి పీల్చుకున్నాడు.

''... నేను టమోటాలు కేజీ పదిహేను రూపాయలకు, వంకాయలు పన్నెండు రూపాయలకు, బెండకాయలు పది రూపాయలకు కొని, బీరకాయలు బేరం చేస్తుండగా అదే కొట్టుకు వచ్చిన చెంగమ్మగారు తన వాక్చాతుర్యంతో, మైమరపు మాటలతో, మధ్యమధ్యలో పిట్టకథలతో నవ్వుతూ, నవ్విస్తూ అదే కూరగాయల్ని సగానికి సగం ధరకు అంటే టమోటాలు కేజీ ఏడున్నర రూపాయలకు, వంకాయలు ఆరు రూపాయలకు, బెండకాయలు ఐదు రూపాయలకు కొంది. బిత్తరపోయి చూస్తున్న నన్ను ఏ ధరకు కొన్నావని అడిగి, ఆమె కొన్న ధరకే నా కూరగాయలు కూడా లెక్క కట్టించి, కొట్టు

## అవన్నీ పుకార్లే!

**మోడలింగ్ రోజుల నుంచీ తన ఫ్రెండ్ అయిన డినో మోరియాతో బిపాసాబసు ప్రేమాయణం గురించి రకరకాలుగా వార్తలు ప్రచారంలో వున్నాయి. ఇద్దరూ కలిసి మోడలింగ్ రంగంలోనే కాకుండా ఒకటి రెండు సినిమాల్లోనూ జంటగా నటించడాన్నిబట్టి ఈ కథలకి మరింత గ్లామర్ వచ్చినట్టయింది. అయితే ఈ విషయాన్ని బిపాసా దగ్గర ప్రస్తావిస్తే- 'మేం మంచి ఫ్రెండ్స్మి. అంతకు మించి మరేం లేదు. ఇదంతా గిట్టనివాళ్ల ప్రచారం మాత్రమే'- అంటూ కొట్టిపారేసిందీ మధ్య. కానీ బాలీవుడ్ జనాలు మాత్రం అంత తేలిగ్గా తీసిపారేయలేం అంటున్నారు.**

వాడి చేత మిగతా బాలెన్సు డబ్బులు కూడా నాకు ఇప్పించింది. ఆమె వాక్చాతుర్యానికి మురిసిపోయిన నేను ఆమెకు థ్యాంక్స్ చెప్పాను. చెంగమ్మగారు నా చరిత్రంతా విని, ''నాయనా నిన్ను చూస్తే బుద్ధిమంతుడిలా ఉన్నావు. ఎందుకు చేయి కాల్చుకుంటావు. నా ఇంట్లో పేయింగ్ గెస్ట్గా ఉండు'' అంది. నేను సరేనని ఆమె ఇంట్లో పేయింగ్ గెస్ట్గా చేరాను. గది కూడా ఇచ్చింది.

భర్తపోయాక ఆయనకొచ్చిన ఫ్లాట్లో ఉంటూ, పెన్షను పెట్టుకొని తింటూ, కూతుర్ని చదివించుకుంటూ ఉంది చెంగమ్మ. అంతేగాక అదే కాంప్లెక్సులో అయిదంతస్తుల్లో ఉన్న యాభై ఫ్లాట్ల వారికీ వడియాలు, అప్పడాలు, పచ్చళ్లు అమ్ముకొంటూ అందరికీ తలలో నాలుకలా మెలుగుతూ, వాళ్ల కష్టాలు వింటూ, వాళ్ల సుఖంతోషా

లలో పాలుపంచుకొంటూ, అవసరాలకు కొంటూ జీవిస్తూ ఉంది. ఆమెగారే నా విజ లకు మూలకారణమని సవినయంగా మనవి కుంటున్నాను'' అంటూ ప్రేక్షకులలో ము వరుసలో కూర్చున్న చెంగమ్మగారికి రెండు లెత్తి నమస్కారం చేసాడు రచయిత శివరాం.

చెంగమ్మగారు సర్వాంతర్యామి అయిన వులా ఫోజుపెట్టి ఆనందంగా నోట్లోని కిళ్లీని లుతూనే తను కూర్చున్నచోటు నుంచే దే శివరాంని ఆశీర్వదించింది.

''చెంగమ్మగారు నాకు భోజనం పెడు ఒక్కో ఫ్లాటులోని గొడవల్ని తన వాక్చాతుర్య వినసొంపుగా వివరంగా చెప్పేది. నేనూ ఓపిగ్గా వాడిని. నా ఓపిక చూసి ఆమె ఇంకా ఉత్సాహ ఒక్కో కుటుంబంలోని సమస్యల్ని వ వర్ణించి మరీ చెప్పేది. అవే నా సినిమా కథ మూలమయ్యాయి. ఒక కుటుంబంలోని భ భర్తల తగాదాలను, అంతలోనే అన్నీ మరిచిపో ప్రేమించుకొనే వాళ్ల అనుబంధం ఇతివృ 'సంసారంలో సంగీతం' అన్న కథ రాసి ఒక తకు వినిపించాను. ''అబ్బో సూపర్ సెంటి టుతో కూడిన లవ్వు'' అంటూ హక్కులు కొని అదే పేరుతో దాన్ని సినిమా తీసా హండ్రడ్ డేస్ ఆడింది. ఇప్పుడు సదరు మాకు మూలకథను అందించిన భార్యాభ దామవరపు సుబ్బయ్య, వెంకమ్మలను స్టేజిమీ వచ్చి షీల్డు అందుకోవలసినదిగా కోరుతున్నా అంటూ ఆహ్వానించాడు శివరాం.

## ఫర్దీన్ పెళ్లి!

**షూటింగులతో బిజీగా వున్నానంటూ ఇ కకాలం తన పెళ్లిని వాయిదా వేస్తూ వస్తున్న ఫర్దీన్ ఖాన్ ఇక ఆ యిదాలకి ఫుల్‌స్టాప్ పెట్టేసి రాబోయే డిసెంబర్ నెలలో తన చిరకా గాళ్‌ఫ్రెండ్ రూహీ జైస్వాల్‌ని పెళ్లాడబోతున్నాడు. బాలీవుడ్‌లో తార పెళ్లి ఇంత ఘనంగా జరగలేదు అనే రీతిలో అద్భుతంగా కొడుకు పెళ్లిని జర పాలనే ఉద్దేశంతో ఫర్దీన్ తండ్రి ఫిరోజ్ ఖాన్ అ దే ఏర్పాట్లు మొదలె ట్టాడట.**

ప్రేక్షకులలో రెండవ వరుసలో కూర్చొని ఉన్న సదరు దంపతులు ఆనందంగానూ, ఆశ్చర్యంగానూ స్టేజి మీదకు వచ్చారు. ఒక పెద్ద రచయిత తమ పొరుగు వాళ్లని ఇలా సన్మానించడం వాళ్లకు ఆశ్చర్యంగా ఉంది. శివరాం- సుబ్బయ్య మెడలో బంతిపూల మాల వేస్తే, శివరాం భార్య కళ్యాణి, వెంకమ్మ మెడలో గులాబీమా వేసింది. రచయిత అసిస్టెంట్లలో ఒకరు షీ పట్టుకొని రాగా, మరొకాయన పళ్లెంలో పం

పట్టుబట్టలు పట్టుకొని వచ్చాడు. నిర్మాతగారు షీల్డును, దర్శకులవారు పట్టుబట్టలను సుబ్బయ్య దంపతులకు బహూకరించారు. ప్రేక్షకులు కర తాళ ధ్వనులు చేసారు.

తరువాత మైకు దగ్గరకొచ్చిన శివరాం, ''నా మొదటి కథ ఇలా విజయవంతం కావడంతో వెంటనే మరో నలుగురు సినిమా నిర్మాతల నుంచి కథలకు ఆఫర్ వచ్చింది. కాని కథలేలా? మళ్లీ చెంగమ్మగారిని ఆశ్రయించాను. ఎనిమిదో నెంబరు ఫ్లాటులోని భార్యాభర్తల వింత ప్రవర్తన గురించి చిలవలు పలవలుగా చెప్పింది. భర్త వంట సరిగా చేయలేదని తలుపువేసి భార్య వీరబాదుడు బాదేదని, తలుపులు తీసుకొని బయటకు వచ్చిన ఆమె భర్త, బాధను తనలోనే దాచిపెట్టి, తానే భార్యను కొట్టినట్లు ఫోజు పెట్టి తల పైకెగరేసి క్రాపు వెనక్కు నెట్టుకొని ''దీని పిచ్చి అణిచా. నాతో పెట్టుకుంటుందా. ఉఫ్'' అంటూ ఆయాసపడడం చేసేవాడు. దీన్నే 'వంట రూములో నలుడు- బయటి రూములో బలుడు' అన్న పేరుతో ఒక కామెడీ కథ రాసాను. వీరేంద్రప్రసాద్ నటించిన ఈ సినిమా కామెడీ సినిమాలకు ఒరవడి అయి ఎన్నో సెంటర్లలో శతదినోత్సవాలు చేసుకొంది. దానికి కారణభూతులయిన నెల్లూరు నాంచారయ్య, ప్రభావతి దంపతులను వేదికమీదికి ఆహ్వానిస్తున్నాను'' అన్నాడు.

ప్రేక్షకుల్లోంచి లేచివచ్చిన నెల్లూరు నాంచారయ్య ప్రభావతి దంపతులను యథారీతి పూల దండలు వేసి, షీల్డు పట్టుబట్టలతో సత్కరించాడు.

''ఉన్న విషయం చెప్పాను. ఏమనుకోకండి'' అని నాంచారయ్యతో అన్నాడు శివరాం చిన్నగా.



''మీరు భలేవాళ్లే. అది మా కథ అని మీరిప్పుడు చెప్పేంతవరకూ మాకు తెలియదు. ఆ సినిమాను నేనూ నా భార్య పాతికసార్లు చూసి అందులోని హాస్యాన్ని ఎంజాయ్ చేసామండీ'' అన్నాడు నాంచారయ్య.

'హమ్మయ్య' అంటూ గుండెల మీద చేతులుంచుకున్నాడు రచయిత శివరాం.

''అయ్యా. అలా నా రెండవ కథ సూపర్‌హిట్ కాగానే ఇక నేను ఒక నిర్ణయానికి వచ్చాను. నా కథల ఖజానా చెంగమ్మగారు. చెంగమ్మగారు చెప్పిన కథలు వాస్తవ సంఘటనల ఆధారంగా రాసిన కథలు హిట్లమీద హిట్లు కొడుతున్నాయి. ఇక చెంగమ్మగారిని వదల దలచుకోలేదు. అందుకే ఆమె కుమార్తె కళ్యాణితో పెళ్లికి ప్రపోజలు పెట్టాను. మగదిక్కులేని చెంగమ్మగారు ''నీలాంటి కుర్రాడు మా అమ్మాయికి తగిన వరుడు నాయనా'' అంటూ వెంటనే పెళ్లికి అంగీకరించింది. పెళ్ళికాగానే నాకు కథల పంట పండింది. చెంగమ్మగారు- వడియాలు, అప్పడాలు, పచ్చళ్లు ఫ్లాటు ఫ్లాటు తిరిగి అమ్ముతూ వాళ్లకు తీపి మాటలు చెబుతూ ప్రతి ఫ్లాటులోని అత్యంత రహస్యాలు కూడా తేనెటీగ తొండంతో మకరందాన్ని లాగినట్లు వాళ్ల గుట్టుమట్టులన్నీ, తన వాక్చాతుర్యంతో లాగేది. వాటిని ఎంతో ఓపిగ్గా కథకు పనికొచ్చే విధంగా మలుచుకొనేవాడిని. అలాంటిదే నా మూడవ కథ.

''గ్రౌండ్ ఫ్లోరులో ఉన్న అనూరాధ, ఫోర్తు ఫ్లోరులో ఉన్న అమర్‌నాథ్ ప్రేమించుకున్నారు. వారి ప్రేమ ఫలించలేదు. అప్పుడు వారి ప్రేమకు సంధానకర్తలుగా మూడవ ఫ్లోరులో ఉన్న పరంధామయ్య, దంపతులు ఉండి ఆ ప్రేమపెళ్లి జరిపించారు. ఆ స్ఫూర్తితో నేను రాసిన టీనేజ్ లవ్‌స్టోరీ, 'మా పెళ్లికి మీరే పెద్దలు' సినిమా కథ. ఆ సినిమా ఎంత సంచలనం కలిగించిందో మీకందరికీ తెలిసిందే. ఎందరో టీనేజ్ యువకుల్ని ఆకట్టుకొని, శతదినోత్సవాలు, రజతోత్సవాలు, స్వర్ణోత్సవాలు జరుపుకొని సినిమా పరిశ్రమలో కలెక్షన్లలో నేటికీ ఎవర్‌గ్రీన్ సినిమా అయింది. అందుకే ఇప్పుడు దగ్గరదర్తి పరంధామయ్య, వారి శ్రీమతిగారు అయిన మీనాక్షమ్మగారలను వేదికమీదికి వచ్చి సన్మానం స్వీకరించమని కోరుతున్నాను'' అన్నాడు శివరాం.

చిరునవ్వులు చిందిస్తూ వేదిక మీదకు వచ్చిన వృద్ధదంపతులయిన పరంధామయ్యను, మీనాక్షమ్మను ఘనంగా సన్మానించాడు శివరాం. తమ షీల్డు, పట్టు బట్టలు తీసుకొని వాళ్లు స్టేజి దిగగానే, పరంధామయ్య దంపతులు ప్రేమ పెళ్లి జరిపించిన అనూరాధ, అమర్‌నా

ధీలను వేదికమీదికి ఆహ్వానించాడు.

స్టేజీమీదికొచ్చిన వాళ్లిద్దరినీ ( ్షకులకు చూపిస్తూ ''వీళ్లిద్దరూ ప్రేమ పెళ్లి చేస ని తమ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లగా రెండు క ుంబాల వాళ్లూ వీళ్ళను బహిష్కరించారు. దా ో వాళ్ల పరంధామయ్య ఫ్లాట్‌లో ఒక ఇరు గదిలో కాపురం పెట్టారు. ఆ ఇరుకు గదిలో ్ల ఇబ్బం దులు, సరసాలు, సరదాలు మా అత్తగ ు చెప్పగా దాన్ని 'ఇరుకుగదిలో ఇల్లరికపుటల్ల ు' అనే పేరుతో ఒక కామెడీ కథ రాసాను. కామెడీ సినిమా యాభై సెంటర్లలో వందరో ులు ఆడ డమే కాకుండా, 'బి' సెంటర్లలో కూ శతదినోత్సవం చేసుకుంది. దాని రియల్‌హీరో హీరోయిన్లయిన వీళ్లిద్దరికీ ఇప్పుడు సన్మానం' అంటూ ఎనౌన్సు చేసాడు శివరాం.

ఇలా రచయిత ఒక్కొక్క జంటన ిలవడం, వాళ్ల వాస్తవకథను తను ఏవిధంగా సి ా కథగా మార్చింది, అది ఏ పేరుతో సినిమా రిలీజయి ఎంత ఘన విజయం సాధించింది చె ం, తరువాత వాళ్లకు సన్మానం చేయడం ాగిపోతూ ఉంది. సన్మానం పొందినవాళ్లు తమ చేతుల్లోని షీల్డులను మురిపెంగా తడుముకో ం, పట్టు చీర, పట్టు పంచెలవైపు చూసుకో ం చేస్తున్నారు. శివరాం మంచితనాన్ని గురిం చెప్పుకుంటున్నారు.

ఇంకా సన్మానం పొందనివారు, త జీవితకథ రచయిత చేతిలో ఏ విజయవంతమై చిత్రంగా మారిందోనని చెవులు కొరుక్కు ున్నారు.

మరో గంటన్నరకు అందరినీ సన్మానించడం జరిగిపోయింది. టేబులుమీదున్న తొంభై తొమ్మిది వెండి షీల్డులు, పట్టుపంచెలు, పట్టుచీరల ప్యాకెట్లు ప్రెజెంట్ చేయబడ్డాయి.

''ఇప్పటికి నావి తొంభై తొమ్మిది సినిమాలు రిలీజయి విజయం సాధించాయి. నా నూరవ సినిమా పేరు, 'ఇంట్లో యజమాని-ఇంటెనక వీర ప్రేమికుడు'. దాని షూటింగు రేపే ప్రారంభం కాబోతోంది. ఈ సినిమాకు బేస్ అంకమ్మ కథ. అంకమ్మ పనిమనిషి. అన్ని ఫ్లాట్లలోనూ పనిచేస్తుంది. ఒక ఫ్లాటు యజమాని భార్యకు తెలియకుండా తనింట్లో పనిచేసే అంకమ్మకు ప్రేమలేఖలు రాస్తున్నాడని, ఏం చేయాలో తోచడం లేదని ఆమె నాకు చెప్పగా నేనీ కథను తయారు చేసాను. ఆ ఫ్లాటు యజమాని పేరు నేను చెప్పను. ఇకనైనా ఆ ఫ్లాటు యజమాని ఈ సినిమా చూస్తే మాత్రం ఇలాంటి అలవాటు మానుకుంటాడు. సినిమా ఇంకా తీయలేదు కాబట్టి అంకమ్మకు షీల్డులు గాని, పట్టు బట్టలుగాని పెట్టడం లేదు. కాని ఆమెకు ఒక గోల్డ్ చెయిన్ ప్రెజెంట్ చేస్తున్నాను. అంకమ్మా, వేదిక మీదికి వచ్చి గోల్డ్‌చెయిన్ తీసుకుపోమ్మా'' పిలిచాడు రచయిత శివరాం జేబులోంచి గోల్డ్‌చెయిన్నున్న ప్యాకెట్ తీసి.

సదరు అంకమ్మ సిగ్గుల మొగ్గవుతూ వేదిక మీదికి వచ్చి ఆ ప్యాకెట్ అందుకొని అందరికీ నమస్కారం పెట్టి, ప్రేక్షకుల్లో తనకు ప్రేమలేఖలు రాసిన ఫ్లాటు యజమానిని క్రీగంట చూసి క్రిందికి దిగింది.

తరువాత శివరాం మైకు దగ్గరకొచ్చి, ''ఈ పదేళ్లలో నేనింత గొప్ప రచయితను కావడానికి దోహదం చేసిన మీ అందరికీ నా స్థాయికి తగ్గట్లు సన్మానించి నా కృతజ్ఞతలు తెలియజేసుకున్నాను. అయితే మీ కథలన్నీ నాకు అందించిన మీడియేటర్ అయిన మా అత్తయ్య చెంగమ్మగారిని నేను ప్రత్యేకంగా సన్మానించుకోవాలి. అది 'నభూతో నభవిష్యతి'గా ఉండాలి'' అన్నాడు.

సభలో కరతాళధ్వనులు మ్రోగాయి. రచయిత సైగ నందుకొని మహారాజ సింహాసనం లాంటి కుర్చీని వేదిక మీదికి తెచ్చారు. దానిమీద పువ్వులు చల్లారు. రచయిత వేదిక దిగి గౌరవంగా చెంగమ్మగారిని ఆహ్వానించి ఆమెను తోడ్కొని వచ్చి మహారాజు సింహాసనం మీద ఆమెను అధిష్టింప జేసాడు. కళ్యాణి గులాబీ మాల వేయగా, నిర్మాతగారు బొకే అందించారు. దర్శకులవారు ఆమెకు కాశ్మీరు శాలువా కప్పారు. వజ్రాల కిరీటం ఆమె తలపై ధరింపజేసాడు రచయిత శివరాం.

శివరాం తిరిగి మైకు దగ్గరకొచ్చి, ''మా అత్తయ్య చెంగమ్మగారి పుణ్యాన పది కోట్ల రూపాయలు సంపాదించాను. ఇటీవలే బంజారాహిల్స్‌లో బ్రహ్మాండమైన బిల్డింగు కట్టుకున్నాను. దానికి కృతజ్ఞతాపూర్వకంగా 'చెంగమ్మనివాస్' అని పేరు పెట్టుకున్నాను. ఆమెకీ సందర్భంగా కొత్త కారు ప్రెజెంట్ చేస్తున్నాను'' అంటూ సభాముఖంగా చెంగమ్మగారికి కారు తాళాలు అందించాడు.

''ఈ హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలు ఎంతో విశాలమైనవి. ఫ్లోటింగు పాపులేషను కూడా ఎక్కువ. మా అత్తయ్యగారు ఈ కొత్తకారులో ఈ జంటనగరాలలో తిరుగుతూ ఎప్పటికప్పుడు కొత్తకొత్త వాళ్లతో పరిచయాలు చేసుకొని వాళ్ల జీవిత చరిత్రలు సేకరించి కొత్త కొత్త సంఘటనలు వినిపించాలని, అవి నా కొత్త సినిమా కథలకు ప్రేరణ కావాలని కోరుకుంటున్నాను.''

రచయిత మాటలు పూర్తి కాగానే మళ్లీ చప్పట్లు మారుమ్రోగాయి.

సినిమా కథారచయితగా తిరుగులేని విజయాలను సాధిస్తున్న రచయిత శివరాం ఇతివృత్తాలను సేకరించే నూతన విధానం తెలుసుకొన్న స్టేజీమీదున్న దర్శక, నిర్మాతలు నోరెళ్లబెట్టారు.

## మహేష్‌బాబు 'బాబీ'

**'మురారి' ఘనవిజయం తర్వాత, 'టక్కరి దొంగ' ఆశించినంత విజయాన్ని సాధించకపోవడంతో కాస్త నిరాశలో వున్న మహేష్ బాబు కెరీర్‌కి కొత్త ఉత్సాహం ఇచ్చే చిత్రంగా 'బాబీ'ని చెప్పుకుంటున్నారు. రచయిత శోభన్‌బాబుని దర్శకుడిగా పరిచయం చేస్తూ కె.రాఘవేంద్రరావు నిర్మిస్తున్న ఈ సినిమాలో టైటిల్ పాత్రని పోషిస్తున్న మహేష్‌బాబుని ఇంట్లో 'బాబీ' అనే ముద్దుపేరుతోనే పిలుస్తారట.**

